నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | మార్చి 30, 2024 | www.navatelangana.com

ఎం.రాములు మృతికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంతాపం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఎం.రాములు వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించారు. విద్యార్థి దశలోనే తూముకుంట హైస్కూల్లో ఆర్.రామ్ రెడ్డి ద్వారా విద్యార్థి సంఘానికి వచ్చి నాయకుడిగా ఎదిగాడు. తర్వాత టీచరు ఉద్యోగంలో ఉడిత్యాలలో పనిచేస్తూ షాద్‌నగర్లో నివాసం ఉండేవాడు. అక్కడ ఎస్ఎఫ్ఐ ఉద్యమానికి చేయూతనిచ్చారు. అక్కడ రాములు వేసిన పునాది సీఐటీయూ ఉద్యమానికి తొడ్పడింది. షాద్‌నగర్ నుంచి ఉద్యోగ రీత్యా వనపర్తికి నివాసం మారిన తర్వాత ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు జనవిజ్ఞాన వేదికలో జిల్లా బాధ్యతలో పనిచేశారు. ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే విద్యార్థి, యువజనులకు సీపీఐ(ఎం) నిర్వహించే శిక్షణ తరగతులలో వివిధ పార్టీ అంశాలు బోధించేవారు. ఉద్యోగం విరమణ తర్వాత సీపీఐ(ఎం))జిల్లా కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ ప్రజాసంఘాల అభివృద్ధికి కృషి చేశాడని గుర్తుచేశారు. గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం హైదరాబాద్ ఆస్పత్రిలో చనిపోయారని తెలిపారు. ఎం. రాములు మృతి సీపీఐ(ఎం)కి, ప్రజా తంత్ర ఉద్యమానికి తీరని లోటన్నారు. ఎం.రాముల మృతికి సీపీఐ(ఎం) మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ఒక ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.

ఘనంగా 'గుడ్ ఫ్రైడే'



నవతెలంగాణ- రాజాపూర్

ప్రేమ, క్షమాగుణాలతో సామరస్యంతో జీవించాలన్న ఉన్నత బోధనలు, మహా త్యాగానికి, శాంతియుత సమాజం కోసం పాటు పాడాలన్నారు. సన్మార్గ జీవితాన్ని సమస్త మానవళికి తెలియ జేయడం కోసం యేసు క్రీస్తు శిలువనెక్కి క్రీస్తు తన రక్తాన్ని చిందించిన రోజును గుడ్ ఫ్రైడే ఆయన మహాత్యాగాన్ని గుర్తు చేసు కుంటూ... క్రైస్తవ సోదర సోదరీ మణు లందరికీ రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల సలహాలు, సూచనలే మా మేనిఫెస్టో

- నా రాజకీయ జీవితం ప్రజలతో ముడిపడి ఉంది
- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

ఈ సారి వినూత్నంగా మహబూబ్‌నగర్ లోక్‌సభ మేనిఫెస్టో రూపొందిస్తున్నామని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. గతంలో తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించి రాష్ట్రంలో ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని అన్నారు. వచ్చేనెల 6వ తేదీన తుక్కుగూడ సభ వేదికగా ఏఐసీసీ కేంద్రస్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ లోకసభ ప్రజలు ఏం కోరుకుంటున్నారో అదే మేనిఫెస్టో రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సలహాలు, సూచనలే ప్రధాన ఏజెండాగా మేనిఫెస్టో ఏర్పాటు చేస్తామని, అందులో భాగంగానే ఇటీవలే పాలమూరు న్యాయయాత్ర చేపట్టినట్లు తెలివారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి కరపత్రం చేరవేస్తారని, అందులో ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి వచ్చిన డాక్యుమెంట్లో లో సలహాలు, సూచనలు రాయవచ్చని, అదే విధంగా వాయిస్ రికార్డింగ్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. లోకసభ మధిలోని ప్రజలు, సంఘాల వారు తమ సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరారు. మహబూబ్ నగర్ లోకసభ నియోజకవర్గం రూపురేఖలు మార్చాలనేదే నా లక్ష్యమన్నారు. నా రాజకీయ జీవితం ప్రజలతో ముడిపడి ఉందని వంశీచంద్ రెడ్డి అన్నారు. నేను ఎప్పుడు కాంట్రాక్టులు, క్రషర్ యూనిట్లు, మద్యం, మైనింగ్ వ్యాపారాలు చేయలేదన్నారు. కేవలం రాజకీయాలే పూర్తి సమయంగా ప్రజలకు వీలైనంత సేవ చేసినట్లు తెలిపారు. నాకు ఎంపీగా గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో,ఎమ్మెల్యేల సహకారంతో లోకసభ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, వినోద్ కుమార్, అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు ఎన్ పీ వెంకటేశ్, లక్ష్మణ్ యాదవ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్ కాదు గుదిబండ



- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ట్యాంక్ బండ్ కాదు ఇది గుదిబండ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ దగ్గర సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి గారితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గారికి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అన్ని కుంభకోణాలే జరిగాయని అందులో మినీ ట్యాంక్ బండ్ కూడా ఒకటి అని, 50 కోట్ల రూపాయల తో ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టినా ఏమాత్రం పనులు పూర్తి కాలేదన్నారు. ఇష్టానుసారంగా చెరువును ఇటు ట్యాంక్ కాకుండా అటు బంక్ కాకుండా చేశారని ఆయన ఆరోపించారు. ప్రచారంలో భాగంగా ఈ రోజు ట్యాంక్ బండ్ పర్యవేక్షణ కూడా చేయడం జరిగింది అని , ఎలాంటి ప్లానింగ్ లేకుండా ప్రజాధనాన్ని నీటి పాలు చేశారని ఆయన చెప్పారు. అసంపూర్తిగా ఉన్న ఈ ట్యాంక్ బండ్ కు నిధులు ఎక్కడ నుంచి వస్తాయో కూడా క్లారిటీ లేదు అని ఆయన చెప్పారు. గత అనుభవాలు మనకు ఎన్ని నేర్పిన వాటిని గత ప్రభుత్వం పెడ చెవిన పెట్టింది అని ట్యాంక్ బండ్ నీటివల్ల కాలనీలు మునిగిపోయాయని, మురికి కాలువ నీరు ఇండ్లలోకి వచ్చిన విషయం ఆయన గుర్తు చేశారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మహబూబ్ నగర్ జిల్లాలో వీలైనంత త్వరగా డ్రైనేజ్ లను పూర్తిచేసి స్వచ్ మహబూబ్ నగర్ ను తయారు చేద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ తో కలిసి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కెరి మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సి .వసంత, సి.రాఘవేంధర్, ఎన్ పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ధర్మాపూర్ నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

400 సీట్లు గెలుపు ఖాయం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో ప్రధాని మోదీ ప్రభంజనం మొదలైందని, 400 సీట్లు గెలుపు ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ఈసారి మోదీ ప్రభంజనంతో 400 సీట్లను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

నిప్పుల కొలిమిలో పాలమూరు





- 42 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- ఆవిరై పోతున్న రిజర్వాయర్లు, చెరువులు
- జూన్, జులైలో మరింత పెరిగే అవకాశం
- వడదెబ్బకు గురైతున్న వ్యవసాయ ఉపాధి కూలీలు
- మాడిపోతున్న నర్సరీ మొక్కలు

ఉమ్మడి జిల్లాలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు చేరుకున్నది. ఉష్ణోగ్రతలు పెరిగిన కొద్దీ వాతావరణం వేడెక్కి జిల్లా నిప్పుల కొలిమిలా మారుతోంది.భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. రిజర్వాయర్లు, చెరువులు ఇంకిపోతున్నాయి. జూన్, జులై మాసాలు వస్తే.. ఉష్ణోగ్రతలు పెరిగి వడదెబ్బతో అనారోగ్యాల బారిన పడే అవకాశా లున్నాయి. వ్యవసాయ కూలీలు, ఉపాధికార్మికులు వడ దెబ్బ తగిలి మంచం పడుతున్నారు. రోడ్లకు ఇరువైపుల నాటిన నర్సరీ మొక్కలు ఎండల తీవ్రతకు మాడిపోతున్నాయి. పని ప్రదేశాలలో టెంట్లు, నీడ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పాఠశాల విద్యార్థులు, మహిళలు నిర్మాణ రంగ కార్మికులు పెరిగిన ఉష్ణోగ్రతలకు ఉక్కిరి బిక్కిరు వుతున్నారు. రోజుకు ఎండలు పెరుగుతుండటంతో ప్రజలే కాదు పశువులు, మేకలు నీడ కోసం పరుగులు పెడుతున్నాయి. సాయంత్రం ఆరు కావస్తున్న ఎండలు తగ్గడం లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయ పనులు సాగుతున్నాయి. రబీ పంటలు చేతికి వచ్చే దశలో ఎండలు విపరీతంగా పెరగడంతో కూలీలు పడరాని పాట్లు రైతులు పడుతున్నారు. వరి, మిర్చి వేరుశనగ, బొప్పాయి పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నాయి. మిర్చి తీయడానికి కూలీలు కర్నూల్ అనంతపూర్ జిల్లాల నుంచి వస్తారు. నిర్మాణ కార్మికులు అయితే.. గద్వాల నుంచి రైలులో పాలమూరు జిల్లాకు వస్తుంటారు. రాత్రి పూట ఉక్కపోత పొద్దస్తమానం వడగాల్పులతో ప్రజలు నిద్రలేని జీవితాన్ని గడుపుతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా విద్యుత్ కోతలు సైతం ప్రజలను అవస్థలకు గురిచేస్తోది.

వేసవిలో అనేక మంది వడదెబ్బకు గురౌతూ... ఆస్పత్రిలో చేరుతున్నారు. అతివీరేచనాలతో మంచం పడుతున్నా ఘటనలేన్నో. వారం రోజులుగా ఆస్పత్రిలో ఔట్ పేషేంట్లు పెరిగిపోయారు. ఉపాధి కూలీలు వడదెబ్బకు గురౌతున్నారు. వీరికి పని ప్రదేశంలో నీడ తాగునీటి సౌకర్యం కల్పిండం లేదు. చంటి పిల్లలు, వృద్దులు సైతం ఉపాధి పనులకు వచ్చి ఎండకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండకు పొడబారం, తలనొప్పి, దురుద వాంతులు విరేచనాలతో ఇబ్బందులు పడుతున్నారు. నదీ సమీప ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. వచ్చే రెండు నెలల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి నిప్పుల కుంపటిగా మారే అవకాశాలున్నాయి. అందుకే ఉష్ణోగ్రతల విషయంలో డాక్టర్లు ప్రజలకు తగు సలహాలు సూచనలు ఇవ్వాల్సింది.





ఎండలకు దూరంగా ఉండాలి

ఉమ్మడి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఉష్ణోగ్రతల నుంచి ప్రజలు దూరంగా ఉండాలి. ముఖ్యంగా వడదెబ్బ తగలితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. పశువులు, మూగ జీవులకు తాగునీటిని అందుబాటులో ఉంచాలి. కూలీలు, నిర్మాణ రంగ కార్మికులు ఉష్ణోగ్రతల పట్ల జాగ్రతలు వహించాలి.

డాక్టర్ చెన్నయ్య, అనిత కేర్‌వెల్ ,నాగర్‌కర్నూల్

మోడీ కబంద హస్తాల నుంచి భారత్‌కు స్వేచ్ఛ కల్పించాలి

- చల్లా వంశీచంద్‌రెడ్డి, సీడబ్ల్యూసీ మెంబరు
- భారత రాజ్యాంగాన్ని మార్చుతామంటున్న బీజేపీని పాతరేయాలి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌నర్సింహ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దేశంలో మతాలను రెచ్చగొడుతూ.. రాజకీయ పబ్బం గడుపుకుంటున్న మనకు కనబడని శత్రువు ప్రధాని మోడి కబంద హస్తాల నుంచి భారత్‌కు స్వేచ్ఛ కల్పించాలని, భారత రాజ్యాంగాన్ని మార్చుతామంటున్న బీజేపీని 100 మీటర్ల లోతున పాతరేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నర్సింహ, సీడబ్ల్యూసీ మెంబరు మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ నుంచి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ పడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒకరు కృషి చేయాలని కోరుతూ... సీపీఐ జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... భావితరాలను రక్షించాలంటే... రాజ్యాంగ రక్షణ కోసం నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. పేదలను మరింత నిరుపేదలను చేసన్తూ కోటీశ్వరులను శత కోటీశ్వరులుగా మారుతున్నారని వారు మండిపడ్డారు.సోషల్ మీడియా యూట్యూబ్ చానల్స్ వంటివి చేసే అబద్దపు ప్రచారాలకు ప్రజలు ప్రభావితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. యూనివర్సిటీలు, కళాశాలలో కొందరు సోషల్‌మీడియా పేరిట జరగుతున్న గ్లోబల్ ప్రచారం నమ్మవద్దని ఆయన కోరారు. కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైతం అప్రమతంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత వచ్చిన అభిప్రాయాలే కాంగ్రెస్ మానిపేస్టో అని గుర్తుచేశారు. ఈ అంశాలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 400 సీట్లలో బీజేపీ గెలిస్తే... రాజ్యాంగాన్ని మార్చుతామన్న నాయకులకు ఓట్లు ఎందుకు వేయాలని ఆయన ప్రశ్నించారు. మోడీ మంత్రి మండలిలోని ఒక మంత్రి కుమారుడు 80 కోట్లతో వ్యాపారం మొదలు పెడితే 10 ఏండ్ల కాలంలో 80 వేల కోట్లకు ఆయన ఆదాయం పెరిగిందని విమర్శించారు.ప్రజలతో మానసిక స్థితితో బీజేపీ నాయకుల మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రధానిగా ఉండి నిర్వహించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికీ చెప్పి ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. సమావేశానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ కార్పోరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కోత్వాల్, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, పర్వతాలు, నర్సింహ తధితరులు పాల్గొన్నారు.



జవాన్ మృతి ..వేపూర్‌లో విషాదం



నవతెలంగాణ - హన్వాడ

సీఆర్‌పీఎఫ్ జవాన్ విష్ణు మృతితో మహబూబ్‌నగర్ జిల్లాలోని హన్వాడ మండల పరిధిలోని వేపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కోల్‌కత్త సరిహద్దుల్లో విధి నిర్వహణ లో చనిపోయినట్టు సమాచారం.వచ్చిన సమాచారంతో విష్ణు సోదరుడు శేఖర్ మరో ఇద్దరితో కలిసి అక్కడికి వెళ్లినట్టు తెలిపారు. అయితే విష్ణు మూడు సంవత్సరాల క్రితమే ఈ ఉద్యోగం సాధించారని తెలిపారు. ప్రొబేషన్ పూర్తికాగా ఇటీవలే పోలీసులు వ్యక్తిగత వివరాలపై విచారణజరి పాలన్నారు.



ఇంతలోనే ఇలా జరిగిందని వారు వాపోయారు. గన్ లోడ్‌చేస్తుండగా ప్రమాదశస్తు చనిపోయానట్టు తెలిపారు.

అనుమతి లేకుండా నడుస్తున్న టెట్, డిఎస్సీ కోచింగ్ సెంటర్ లపై చర్యలు తీసుకొవాలి

నవతెలంగాణ -మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టెట్, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో విచ్చల విడిగా కోచింగ్ సెంటర్లు వచ్చాయని,వేల రూపాయలు తీసుకొని కోచింగ్ సెంటర్ లు నడుపుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోచింగ్ సెంటర్లు నడపడానికి ఎలాంటి అనుమతులు లేకున్నా కొంత మంది రాజకీయ నాయ కుల ధైర్యంతో నడుపుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల కు తాగడానికి నీళ్ళు, టాయిలెట్స్, ఇరుకు గదుల్లో కోచింగ్‌లు నడుపుతున్నారన్నారు. తక్షణమే మౌలిక వసతులు కల్పించాలన్నారు.అదేవిధంగా కోచింగ్ అనుమతులు లేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటికైనా డీఈఓ స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మిడ్జిల్‌లో గుడ్ ఫ్రైడే వేడుకలు

నవ తెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంతో పాటు వాడియాల, మున్ననూర్ ,దోనూర్, వెలుగోమల, చిల్వేర్, కొత్తూరు, మల్లాపూర్ ,గ్రామాలలో చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గుడ్ ఫ్రైడ్ అంటే మానవాళి పాపాలకు జీసస్ శిలువపై ప్రాణాలను పణంగా పెట్టిన రోజు అని అర్థం.అందుకే ఏసుక్రీస్తు జ్ఞాపకార్థం శుక్రవారంను పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. శిలువ వేయబడిన మూడు రోజుల తరువాత యేసు పునరుత్థానాన్ని ఆదివారం ఈస్టర్ గా పాటిస్తారు.గుడ్ ఫ్రైడే రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటారు. జీసస్ ప్రార్థనలో గడుపుతారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రార్థనలు చేస్తూనే ఉంటారు. ప్రవచనాలు, ప్రార్థనలు, ధ్యానం వంటివి జరుగుతూనే ఉంటాయి.యేసు మరణానికి త్యాగానికి గుర్తుగా సంతాపాన్ని తెలియజేయడానికి దీన్ని నిర్వహించు కుంటారు. శిలువ వేయడం అనేది యేసు జీవితంలో చిట్టచివరి ఘట్టమనీ, క్రైస్తవ సోదరుల విశ్వాసం. అందుకే గుడ్ ఫ్రైడే రోజు ఎన్నో చర్చిలలో ఈ నాటికను ప్రదర్శిస్తారు. అలాగే గుడ్ ఫ్రైడేకి ముందు లెంట్ డేస్ మొదలవుతాయి. దాదాపు 46 రోజులు పాటు కొనసాగుతాయి. ఆ రోజుల్లో ఉపవాసాలను పాటిస్తారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్లు, సంఘ పెద్దలు, పాస్టర్ జాన్, రుతమ్మ,, సువార్త రాజు, దేవదాస్ నాయుడు, పరిమళ రాజు, సంఘ పెద్దలు, రత్నమయ్య, వెంకటయ్య, నితిన్ ,డేవిడ్, సోలోమోన్, తదితరులు పాల్గొన్నారు.



వివిధ ప్రారంభోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని వివిధ ప్రారంభోత్సవాలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో గల ఎయిర్టెల్ కంపెనీ వారి ఎయిర్టెల్ ఆఫీసును ప్రారంభించారు. అనంతరం పట్టణంలోనీ వెంకటేశ్వర కాలనీలో గల కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షులు రఫిక్ నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, జిల్లా నాయకులు గంగాధర్ గౌడ్ ,అయుబ ఖాన్, మండల మైనార్టీ అధ్యక్షులు చోట ఉషన్ మియా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామలక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, షబ్బీర్ ,వెంకటన్న , శంశీద్ నాగేష్, గడ్డం శ్రీనివాసులు, మండల మహిళా నాయకులు విజయలక్ష్మి, స్వప్న ,మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందలో మైనార్టీ నాయకులు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలోగల నూర్ మజీద్ నందు శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణ మైనార్టీ యవజన సంఘం అధ్యక్షులు రఫిక్ మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, సాక్షి రఫీ, మైనార్టీ యోజన సంఘం నాయకులు, మసీదు పెద్దలు మౌలానా అబ్దుల్ అలీమ్, నవీద్, సలీం, షబ్బీర్, ఖలీమ్, నజీర్, నగేష్ ,ఎస్టిడి శ్రీనివాసులు, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, హజ్మ త్, తదితరులు పాల్గొన్నారు.

రాములు చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ - వీపనగండ్ల



మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన ఎం, రాములు హైదరాబాదులో పి బిఆర్ ఆస్పత్రిలో గత కొంతకాలం నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. ఎం ఎం, రాములు ఉపాధ్యాయ ఉద్యోగం చేస్తూ పదవీ విరమణ పొందారు. యూటీఎఫ్ సంఘంలో పనిచేస్తూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేశారు. అదేవిధంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేస్తూ ఉండేవారు. సిపిఎం పార్టీ చేపట్టే ఆందోళన పోరాటాల్లో పేదల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. గ్రామంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారు.

ఎం, రాములు మృతి పట్ల పలువురు సంతాపం

కామ్రేడ్ ఎం రాములు క్యాన్సర్ వ్యాధి భారీన పడి చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల జిల్లా కమిటీ సభ్యులు ఎం, కృష్ణయ్య, ఎండి, మహబూబ్ భాష, మండల కార్యదర్శి బాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు నాగరాజు, వి కృష్ణయ్య గ్రామ సీపీఐ(ఎం) కార్యదర్శి బాలా గౌడ్, నాయకులు బాల పి రు, వెంకటస్వామి, తిరుపతయ్య పలువురు సంతాపం ప్రకటించారు. ఆయన మృతి పట్ల సిపిఎం పార్టీకి, ఉపాధ్యాయ, జనవిజ్ఞాన వేదిక సంఘాలకు తీరని లోటు అన్నారు.

నీటి కోసం రైతుల ఆరాటం..!

- పంట నీటి కోసం రైతుల ఆరాటం ....?
- వర్షపాతం తగ్గడంతో రైతులకు తప్పనీ తిప్పలు
- రామన్ పాడు బ్యాక్ వాటర్ రైతుల దుస్థితి

నవతెలంగాణ- ఆత్మకూరు

మక్తల్ నియోజకవర్గంలోని చివరి ప్రాంతం గోపన్ పేట గ్రామం ఈ గ్రామ రైతులు రామన్ పాడు రిజర్వాయర్ బ్యాక్ వాటర్ పై చాలా మంది రైతులు కరీఫ్, రబీ ,రెండు పంటలు ప్రతి సంవత్సరం పుష్కలంగా పండిస్తారు. అయితే ఈ సంవత్సరం వర్షాకాలంలో తగినంత వర్షపాతం లేకపోవడంతో పంటకు నీటి కి తిప్పలు తప్పడం లేదని ఆరాటపడుతూ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు .అదేవిధంగా జురాల ప్రాజెక్టు వివిధ కెనాల్ ద్వారా పంటలు పండించే





రైతులకు రబీ పంటలకు నీరు వచ్చే అవకాశం లేనందున సెలవుగా ప్రకటించారు .కానీ మదనాపురం మండల పరిధిలోని రామనుపాడు రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నందు ప్రతి సంవత్సరం మాదిరి ఈ సంవత్సరం కూడా గోపన్న పేట, కరివెన గ్రామస్తుల రైతులు దాదాపు 60 ఎకరాల వరి పంట సాగు చేసినారు. పంట దాదాపు పూర్తి వస్తున్న చివరి దశలో నీరు అందక అవస్థలు పడుతున్నారు .ప్రతి సంవత్సరం నీరు ఉండేదని ఇలాంటి ప్రస్తుతం అలాంటి పరిస్థితి నీరు పూర్తిగా ఎండిపోవడంతో వాగులో కొద్దిగా ఇసుక జెసిబి తో తవ్వి చిన్న నీటి గుంతలు ఏర్పాటు చేసుకుని వచ్చే చేలిమ నీటితో నీటితో నీటిని మోటార్ల ద్వారా చేనులకు వరి పంటలకు నీరు కడుతున్నట్టు వారి పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితి ఇదివరకు ఎప్పుడు రాలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతి సంవత్సరము నీరు ఉండేదని ఆ విధంగా భావించి ఆశతో వరి పంట వేసినట్లు వారు పేర్కొన్నారు. పంటకు ఇంకా రెండు తడుల నీరు వేయవలసి ఉందని కానీ ప్రస్తుతం నీరు అందక అవస్థలు పడుతున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తుందని వరి పంట సక్రమంగా నీరు అందక పోతే వరి పంట నాసిరకంతో వచ్చే అవకాశం కలదని దానివల్ల నష్టం కలిగే ప్రమాదం ఉందని, ఆందోళన కలిగిస్తుందని వారు పేర్కొన్నారు.

"నీటి చెలిమ కోసం ఎదురుచూస్తున్న.



నా సొంత పొలం నందు మూడు ఎకరాలు. వారి పంట వేశాను, ఇంకా రెండు తడుల నీరు వేయాల్సి ఉంది, ఆశ కొద్ది వరి పంట వేసిన, నీరు అంతగా లేకపోవడంతో చెలిమ నీరు కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది.

బి వెంకటయ్య గోపన్ పేట,

" నీటిని చూసి ఆందోళన పడవలసి వచ్చింది."



నా సొంత పొలం నాలుగు ఎకరాలు వరి పంట వేసినాను, ప్రతి సంవత్సరం రెండు పంటలు సమృద్ధిగా పండిస్తాను, కానీ ప్రస్తుతం నీటి కోసం వివిధ రకాలుగా ప్రయాసపడవలసిన పరిస్థితి ఏర్పడింది.

బిఅంజనప్ప , గోపన్ పేట.

మతసామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఆత్మకూరు

మక్తల్ నియోజకవర్గంలోని మదనాపురం మండలం గోపన్ పేట గ్రామంలో గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న బండలయ్య ఉర్సు ఉత్సవానికి శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు హిందూ ,ముస్లింలు కలిసి చేసుకునే ఉత్సవం కావున మతసామరస్యానికి ప్రతికగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కే. నాగరాజు గౌడ్, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ పరమేష్, మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా ,వనపర్తి జిల్లా కార్యదర్శి అయుబ్ ఖాన్, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, గోపన్ పేట ఉర్సుఉత్సవ నిర్వాహకులు, బషీర్,మండల మైనార్టీ అధ్యక్షులు చోటీ మియా ,కాంగ్రెస్ నాయకులు, రామలక్ష్మారెడ్డి ,బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులు, నాయకులు ,కార్యకర్తలు భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ ,మండల పరిధిలోని పుణ్యక్షేర్ల గ్రామంలో గురువారం వివిధ వివాహాలలో జరిగిన నూతన వధూవరులను శుక్రవారం ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ఆశీర్వదించారు.ఆత్మకూరు పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలోని కాంగ్రెస్ నాయకులు గాలి పంపు శ్రీనివాసులు కుమారుడు వంశీ నూతన వధూవరులను ఆశీర్వదించారు అలాగే మండల పరిధిలోని పిన్నించర్ల గ్రామంలో మదారి సత్యన్న కుమారుడు పవన్ తిరుపతయ్య కుమారుడు శివ నూతన దంపతులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా నాయకులు అయుబ్ ఖాన్,ఆత్మకూరు మండల అధ్యక్షులు ఆర్ పరమేష్,,మాజీ అధ్యక్షులు రహమతుల్లా,ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, నాయకులు మొగలి గంగాధర్ గౌడ్, రామ లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోహన్ కుమార్ యాదవ్ కు ఘన సన్మానం



నవతెలంగాణ - వనపర్తి

ఇటీవల కొత్తగా ఎన్నికైన న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు జగత్పల్లి మోహన్ కుమార్ యాదవ్ను వనపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి రాములు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు హోటల్ బలరాం, ఎండి దస్తగిరి, బాలకృష్ణ అభిమాని దస్తగిరి, డి బాలరాజ్, మేదరి బాలయ్య, కొత్త గొల్ల శంకర్, రామన్ గౌడ్, సుధాకర్ నాయుడు, షాకీర్ హుస్సేన్, గొల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోటీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి రాములు మాట్లాడుతూ 1982 లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. తెలుగుజాతి గౌరవాన్ని భారతదేశ శిఖరాలపై జెండాను ఆవిష్కరించిన ఘనత ఎన్టీఆర్ కు దక్కిందని ఆయన కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. 42వ తెలుగుదేశం పార్టీ వార్షికోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న నాయకులకు జెండాను మోసిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో తెలుగుదేశం నేతలు హొటల్ బలరాం, మేదరి బాలయ్య, ఎండి దస్తగిరి, నందమూరి బాలకృష్ణ అభిమాని దస్తగిరి, డి బాలరాజ్, కొత్త గొల్ల శంకర్, గొల్ల వెంకటయ్య, న్యాయవాదులు మోహన్ కుమార్ యాదవ్, ఫారుక్ తెలుగుదేశం నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బి ఎల్ ఏ లకు ఒకరోజు శిక్షణ

నవతెలంగాణ - వనపర్తి

పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ (బి ఎల్ ఎ) లకు శనివారం ఒకరోజు శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమ నిర్వాహకులుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ దీప్ దాస్ మున్షి, ఏఐసీసీ జాతీయ సమన్వయకర్త కొప్పుల రాజు , టీపీసీసీ వార్ రూం చైర్మన్ పవన్ మల్లాడి లు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్లో మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు గౌరవ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల్లాలు, గ్రామాల నుంచి ప్రతి బిఎల్ఏ హాజరవ్వాలని పిలుపునిచ్చారు.

బ్రహ్మారెడ్డి ఆస్పత్రి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు



నవతెలంగాణ - ఆత్మకూర్

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు బ్రహ్మారెడ్డి ప్రజా వైద్యశాల ఆసుపత్రి డాక్టర్ ముజీబ్ రహిమాన్ గారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును స్థానిక మస్జిదే నూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్ అలీమ్ రాశాది ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ ముజీబ్ రహిమాన్, డాక్టర్ ముబాశ్శిర్ రెహమాన్ నవీద్, మోసిన్, ఆశ్రఫ్,హనీఫ్ జియావూర్ రహిమాన్, తౌఫిక్ ఇమ్రాన్ వాహీద్ రజక్, పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన జమ్ముల సతీష్ రెడ్డి



నవ తెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

ముస్లింల పవిత్ర మాసమైనటువంటి రంజాన్ ఒక్కపొద్దుల సందర్భంగా జి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు జమ్ముల సతీష్ రెడ్డి ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలకు పళ్ళు ఫలాలతో పాటు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలో జమే మజీద్ లో ముస్లిం సోదరులు నియమ నిష్ఠలతో కఠోర దీక్ష చేస్తూ, అల్లా నామ స్వరాన్ని పటిస్తూ నిమగ్నంతో ఒక నెల రోజులపాటు ఈ దీక్షను చేపట్టడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమని పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా రంజాన్ ఉపవాస దీక్షను చేపడతారన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించడం చాలా సంతోషంగా ఉందని జి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జమ్ముల సతీష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షులు ఖాజా బాబా, కాంగ్రెస్ నాయకులు దొడ్ల ఈశ్వర్ రెడ్డి, మజీద్ సదర్ షేక్ ఖైరత్ మియా, అబ్దుల్ సలాం, సుల్తాన్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



కష్ట సుఖాలను తెలిపేది రంజాన్ పర్వదినం..



నవ తెలంగాణ - ఊరుకొండ

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి

ముస్లిం సోదరులు ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేపట్టడం వల్ల రంజాన్ మాసం కష్టసుఖాలను గుర్తుచేసే పవిత్ర పర్వదినంగా రంజాన్ జరుపుకుంటారని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అక్బర్ రంజాన్ మాసం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువజన



కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కార్యదర్శి షైబాజ్, ఎన్ ఎస్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కైసర్, నాయకులు వహీద్, అసద్, అమీర్, షాకేర్, మాసుం, ఖదీర్, జహంగీర్, తదితరులు ఉన్నారు.

రూ.8లక్షల 40వేలు పట్టివేత

మదనాపురం : ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో ముమ్మర తనిఖీలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మరికల్ మండలం లాల్కోట చౌరస్తాలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో భారీగా నగదు పట్టుకున్నట్లు సీఐ రాజేందర్రెడ్డి తెలిపారు. దేవకద్ర మండలం గురకొండకి చెందిన బీరప్ప రూ. 8లక్షల 40వేలు కారులో తీసుకెళ్తుండగా సీజ్ చేసి ఎలక్షన్ గ్రీవెన్స్ కమిటీకి అప్పంగించామన్నారు. రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తే సంబంధిత పత్రాలు వెంట ఉండాలన్నారు.

టీడీపీ"42"వ ఆవిర్భావ దినోత్సవం

నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ "42" ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇంటి ఆవరణలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగినది ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభిమానులకు కార్యకర్తలకు నేతలకు "42"వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ 1982లో ఇదే రోజున హైదరాబాదు నడిబొడ్డున తెలుగుదేశం పార్టీని శ్రీ నందమూరి తారక రామారావు ప్రకటించారు రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారు బడుగు బలహీన వర్గాల ప్రజలకు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలి అంటూ ఇటు పార్టీలోనూ అటు పాలనలోనూ పదవులు ఇచ్చారు ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమై ఉంది తెలుగుదేశం పార్టీ ఇక ముందు కూడా ఇదే అంకిత భావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తుంది అని అన్నారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థపకులు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేదల పెన్నిధి సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డను అందించి ప్రతి పేద వాడి గుండె లో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు తెలుగు జాతి పేరును కీర్తి ప్రతిష్టలకే వన్నె తెచ్చిన కృషి వరుడు శ్రీ నందమూరి తారక రామారావు అని అన్నారు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ తెలుగు రాష్ట్రాలలో జెండా ఎగరేసి అధికారం చేపడతాదని ధీమ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ మండల అధ్యక్షులు రాము ఉపాధ్యక్షులు శ్రీరామ శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | మార్చి 30, 2024 | www.navatelangana.com



బుల్లెట్ బైక్ విజేత మెకానిక్ శివ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని నైన్త్ జంక్షన్ దగ్గర గల బాలాజీ బైక్ మెకానిక్ జె.శివ టూవీలర్లకు ఉపయోగించే క్యాస్ట్రల్ ఆయిల్ టోకెన్ విజేతగా నిలిచారు. క్యాస్ట్రాల్ ఆయిల్ టోకెన్ స్కాన్ పేరుతో నిర్వహించిన లక్కీ డిప్ స్కీమ్‌లో బుల్లెట్ బైక్‌ను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ బైకు షోరూం అధికారులు జె.శివకు రూ.2లక్షల విలువైన బుల్లెట్ బైక్ను అందజేశారు. విజేత శివకు షోరూం ప్రతినిధులు, జిల్లా కేంద్రంలోని ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో క్యాస్ట్రాల్ ఆయిల్ పంపిణీదారుడు రాజేంద్రప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ సలీం, సేల్స్ మేనేజర్ రఘు, సేల్స్ టీం కేశవులు, కృష్ణ, రాజు, డీలర్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

- డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు



కందనూలు : వేసవి సెలవుల్లో పాఠశాల, కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. కుంటలు, కాలువలు, చెరు వులలో ఈత నేర్చుకో వడం అంత సురక్షితం కాదు. ఈత నేర్చుకునేటప్పుడు పెద్దల సంరక్షణలోనే నేర్చుకోవాలి. ఈత నేర్చుకునే సమయాల్లో సేఫ్టీ జాకెట్స్ లేదా గాలి ట్యూబ్లను తప్పనిసరిగా వాడాలి. పిల్లలను తల్లిదండ్రులు నీరునిల్వ ఉన్న ప్రదేశాలకు ఒంటరిగా వెళ్లకుండా చూసుకోవాలి. వేసవి సెలవుల్లో విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండే విధంగా చూడాలి.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..



నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని జగబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన శీలం అంజమ్మ(55) అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం విషయం తెలుసుకున్న మాధారం సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్‌రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శేఖరాచారి, జంగయ్య, మల్లేష్, అహమద్, అంజిరెడ్డి, రాంరెడ్డి, బాలయ్య చెన్నయ్య, చెన్నప్ప, ఆంజనేయులు, అజర్, చంద్రయ్య నజీర్, కాసిమ్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని బుద్ధసముద్రం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు పార్వతమ్మ అత్త అనారోగ్య కారణాలవల్ల చనిపోయారు. దీంతో వారి కుటుంబానికి మొగదిక్కు ఎవరూ లేకపోవడంతో వారి అంత్యక్రియలకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించారు. దీంతో ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు బాలయ్య బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

అకాల మరణం చెందిన కోడేరు వాసి



నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన ఎంకమ్మ కొడుకు శివ శుక్రవారం అకాల మరణం చెందాడు. ఈ సందర్భంగాదూ రెడ్డి బ్రదర్స్ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చెల్లా నాగేశ్వర్ రెడ్డి, వంశీధర్ రావు, సుబ్బయ్య, బాలస్వామి మరియు నాగేంద్రం, మాసయ్యా కలిసి 25000 ఆర్థిక సహాయం ఇచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి ఆత్మకుశాంతి చేకూరాలని వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేసారు.

మల్లెపల్లి జగన్‌కు సన్మానం

నవతెలంగాణ -కల్వకుర్తి



ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్‌ను పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, శానవాజ్ ఖాన్, ముఖ్య నాయకులు జగన్‌కు శాలువా కప్పి సన్మానించారు. చిన్న వయసులోనే బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టెట్‌పై సందేహాలు నివృత్తి చేయాలి..!

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య



నవ తెలంగాణ-కందనూలు

రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్-2024పై ఉపాధ్యాయుల్లో పలు సందేహాలు నెలకొన్నాయని వాటిని విద్యాశాఖ రాష్ట్ర అధికారులు నివృత్తి చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశంలో నిర్దేశకులుగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ లోగడ విడుదల చేసిన అన్ని నోటిఫికేషన్లలో 23 ఆగస్ట్ 2010 కి ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత మినహాయించబడిందని కానీ ప్రస్తుత నోటిఫికేషన్ నందు ఆ నిబంధన తొలగించారని పేర్కొన్నారు. అయితే ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు ఎవరు రాయాలని గానీ, ఏ పేపర్ వాయాలని గానీ పేర్కొనలేదు. ఇది ఉపాధ్యాయులలో తీవ్రమైన గందరగోళానికి దారితీస్తున్నది. ఈనెల 27 నుండి వచ్చే నెల 10 వరకే దరఖాస్తు గడువు ఉంది. అప్లై చేయాలా వద్దా? చేస్తే ఏ పేపర్ రాయాలి అనే మీమాంసలో ఉపాధ్యాయులున్నారు. అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆందోళన చేయాలన్నా ముఖ్యమంత్రి లేదా ప్రజా ప్రతినిధుల జోక్యం కోరాలన్నా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఆటంకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులే స్పందించి స్పష్టత ఇవ్వాలని ఒకటి, రెండు రోజుల్లో అన్ని సంఘాల నాయకులు ఐక్యంగా అధికారులను కలవటానికి సన్నాహాలు చేస్తున్నామని వారు తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగులు పాలిట శాపంగా పరిణమించిన సీపీఎస్ రద్దు చేయాలని, అందుకు కారణమైన పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అదే విధంగా రాబోవు విద్యా సంవత్సరం లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, జిల్లా కోశాధికారి జె.బాల్‌రాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్, పి.మహేశ్ బాబు, కె.శంకర్, ఆర్.లక్ష్మణ్, ఎం.శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.నెహ్రూ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు తప్పని తిప్పలు

- నాలుగు లక్షల పంట నష్టం
- రైతులకు న్యాయం చేయాలి : రైతులు
- గడ్డి మందు పిచికారితో 120 చెట్లు ఆగమైన వైనం





నవ తెలంగాణ- పెంట్లవెల్లి

మామిడిపండ్ల విషయంలో కొల్లాపూర్ ప్రాంతానికి ఒక ప్రత్యేకమైనటువంటి గుర్తింపు ఉంది. కానీ ఈ అధికమైనటువంటి ఉష్ణోగ్రతల కారణంగా, గాలుల ప్రభావం ద్వారా మామిడి రైతులకు పంట ఏమాత్రం చేతికి రావడం లేదు. ఈ కారణం ఇలా ఉంటే పెంట్లవెల్లి మండలం గోపులాపురం గ్రామానికి చెందిన సులిగిరి రాములమ్మ అనే రైతు పొలంలో అగత్యానికి ఏర్పడ్డారు. గురువారం అర్ధరాత్రి 2గంటల సమయంలో మోత్కూరి శంకరయ్య అనే రైతు రాములమ్మ పొలంలో మామిడి చెట్లకు గడ్డి మందును పిచికారి చేయడం ద్వారా మామిడి చెట్లు పూర్తిగా నాశనమయ్యాయి. సుమారుగా నాలుగు లక్షల పంట నష్టం జరిగిందని దాదాపుగా 120 చెట్లు నాశనం అయ్యాయని రైతు రాములమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని తమ పొలంపై అగైత్యానికి పాల్పడినటువంటి వారిపై ప్రభుత్వం యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.

మహిళా హక్కుల కోసం ఐక్య పోరాటాలు

- ఐద్వా మహిళా సంఘం నాయకురాలు డి.ఆదిలక్ష్మి



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మహిళ హక్కుల కోసం ఐక్య పోరాటాలు చేయాలని ఐద్వా మహిళా సంఘం నాయకురాలు డి.ఆదిలక్ష్మి మహిళలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఐక్య మహిళా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబించిన మహిళా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలన్నారు. ఆకలితో చావడం కన్నా పోరా డి చావడం మేలన్న నినాదం మహిళలని ఐక్యం చేసిందన్నారు. హిందూ మత చాలా విలువరాలిని చేసిందని కానీ భారత రాజ్యాంగం తన దేశ ప్రధాన మంత్రిని చేసిందని ఇందిరా గాంధీ చెప్పిన మాటలు మనకు స్ఫూర్తిదాయమన్నారు. ఆమె చెప్పిన మాటలను నిజం కావాలంటే భారత రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలన్నారు. మహిళలకు అనేక పోరాటాల లో భాగంగా 33శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్ ఆస్తిలో వాటా శ్రామిక మహిళకు కనీస వేతనాల చట్టం లైంగిక వేధింపుల నిరోధక చట్టం నిర్భయ చట్టాలు వచ్చిన అవి కాగితాలకి పరిమితమయ్యాయని ఆమె విమర్శించారు.

చట్టాలు ఉన్న కొన్ని అమలు అవుతున్న పురుషులనే పెత్త నం అవుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన మహిళలకు రక్షణ లేదన్నారు. గుజరాత్ మణిపూర్ లో మహిళల్ని అంత దారుణంగా చంపుతుంటే బీజేపీ ప్రభుత్వం కనీసం ఖండించకపోవడం దుర్మార్గమన్నారు. అనంతరం ఐద్వా మహిళా సంఘం మండల కమిటీని ఎన్నుకోన్నారు. అధ్యక్షురాలిగా గుండమ్మ, ఉపాధ్యక్షు రాలుగా లావణ్య, కార్యదర్శిగా డి.ఆదిలక్ష్మి, సహాయ కార్యదర్శిగా సీతమ్మ, కమిటీ సభ్యులుగా గోవిందమ్మ, వెంకటమ్మ అరుణ, మంగమ్మ, 13 మందితో మండల కమిటీని ఎంపిక చేశారు.



క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎస్సై

నవతెలంగాణ - తెలకపల్లి

క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక దారుణం, ఐక్యమత్యం సాధ్యమని స్థానిక ఎస్సై బి.నరేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలకపల్లి క్రికెట్ ప్రీమియం లీగ్-2 క్రికెట్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తద్వారా దేశభక్తి పెరుగుతుందన్నారు. క్రికెట్ ప్రీమియం లీగ్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ ప్రీమియం లీగ్-2 నిర్వాహకులు బి.లక్ష్మణ్, ఎండి.హర్షద్, రాజు, ఏడు క్రికెట్ టీంలా క్రీడాకారులు పాల్గొన్నారు.


ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం నిర్వహించిన గుడ్ ఫ్రైడే వేడుకలలో పాల్గొన్నారు. పట్టణంలోని ఓ చర్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రిస్టియన్ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు త్యాగం, ధైర్యాన్ని ఆయన గుర్తు చేశారు. ఏసుక్రీస్తు అంటే శాంతి, కరుణ సందేశాలతో పాటు ఆయన నేర్పిన సేవ దయా గుణం సోదర భావం ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ రామస్వామి, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.





నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా కేంద్రంలోని సెంటినరీ బ్రదర్ అండ్ చర్చ్‌లో శుక్రవారం క్రైస్తవులు ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, పెద్దలు సుమారు 200 మంది పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : క్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతో పాటు గుమ్మకొండ, మారేపల్లి, ఆవంచ, బుద్ధ సముద్రం తదితర గ్రామాలలో చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న హోలీ షాలేం చర్చిలో పాస్టర్ నవీన్‌కుమార్ భక్తులకు సందేశం అందించారు.

ఊరుకొండ : మానవాళి కోసం కరుణామయుని మహా త్యాగమే గుడ్ ఫ్రైడే అని.. జీసస్ జీవితమే మానవాళికి గొప్ప శాంతి సందేశమని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి హాజరయ్యారు.



బీఎల్ఏ శిక్షణను విజయవంతం చేయాలి

- పీసీసీ నెంబర్ వల్లబ్ రెడ్డి

నాగర్ కర్నూల్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పిలుపు మేరకు బీఎల్ఏ ఒకరోజు శిక్షణ నిర్వహిస్తున్నట్లు పీసీసీ నెంబర్ వల్లబ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల నేపథ్యంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్‌లకు ఒకరోజు శిక్షణ శిబిరాన్ని స్థానిక వెలమ ఫంక్షన్ హాల్‌లో శనివారం మధ్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ జాతీయ సమన్వయకర్త కొప్పుల రాజు, ఏఐసిసి ట్రైనింగ్ ఇంచార్జ్ రోహిత్ చౌదరి, ఏఐసీసీ ట్రైనింగ్ మెంబర్ జైన్, టీపీసీసీ వార్ రూం చైర్మన్ పవన్ మల్లాది హాజరవుతార న్నారు. అదేవిధంగా జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, డాక్టర్ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని, కావున బీఎల్ఏ శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు, నాయకులు పాపిరెడ్డి, కృష్ణారెడ్డి, తైలి శ్రీనివాసులు, పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
శనివారం | మార్చి 30, 2024 | www.navatelangana.com

గద్వాలలో వరుస దొంగతనాలు

- ఎస్పీకి ఫోన్ చేసి సమస్యను వివరించిన ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : గద్వాల పట్టణంలో వరుస దొంగతనాలపై ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. గురువారం గద్వాల పట్టణంలోని లింగంబాగ్ కాలనీలోని ఇనుగూరి వెంకటేశ్వర్లు శెట్టి ఇంట్లో రూ.10లక్షల నగదు , 50తులాల బంగారం చోరీకి గురైంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధితుల ఇంటికి చేరుకొని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఫోన్‌లో ఎస్పీ రితిరాజ్ తో మాట్లాడి గద్వాల పట్టణంలో వరుస దొంగ తనాలను అరికట్టాలని ప్రజలకు , పోలీసులు ధైర్యం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ త్వరలోనే దొంగలను పట్టుకొని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 31 వ వార్డు కౌన్సిలర్ నరహరి, శ్రీనివాసులు, గట్టు ఈశ్వరయ్య, మన్నాపురం సర్పంచ్ మహబూబ్, శంభు రమేష్, నెమలికంటి నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా పరిధిలో వివిధ చెక్ పోస్టుల వద్ద శుక్రవారం పోలీసుల తనిఖీల్లో ఎక్లాస్‌పూర్ చెక్‌పోస్ట్ వద్ద రూ. 1,50,000 పట్టుకున్నారు. దామరగిద్ద మండలంలోని కానుకుర్తి చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీల్లో రూ.2,15,000లు పట్టుకున్నారు. పట్టుబడ్డ మొత్తం డబ్బులను గ్రివిఎస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకువెళ్లరాదని , ఒకవేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు.



ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపల్లె దేవదాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపల్లి, గుంటుపల్లి, శెట్టి ఆత్మూర్ , మదనపల్లి, గ్రామాలలో పర్యటించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి కూలీలకు అందే సౌకర్యాలు, వారికి అందుతున్న కూలి, వారికి ప్రభుత్వం నిర్ణయించిన కూలి డబ్బులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని చేసే ఉపాధి కూలీలకు మస్టర్లు,పేస్లిప్ లు ఇవ్వడం లేదని , దీంతో వారికి ఎంత కూలి పడుతుందో కూడా తెలుసుకునే అవకాశం లేదని, రేపు కూలీల ఖాతాల్లో డబ్బులు పడకపోతే అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించ డానికి ఆధారం కూడా ఉండదని అన్నారు. కూలీలకు పనిచేసే ప్రదేశాలలో తాగునీరు,సేద తీరడానికి టెంటు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్టు, తదితర కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం పని చేసిన ఉపాధి కూలీల డబ్బులు ఇప్పటికీ పెండింగ్లో ఉన్నాయన్నారు . ప్రస్తుతం పనులు ప్రారంభమై నాలుగు వారాలు గడిచిన ఇప్పటికి ఒక్క రూపాయి కూడా కూలీల ఖాతాలో జమ జేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసిన 15 రోజుల తర్వాత కూలీల ఖాతాలో డబ్బులు జమ చేయాలని, ఇప్పటి వరకు కూలీల ఖాతాలలో డబ్బులు జమ చేయడం లేదని వాపోయారు. గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కనీస కూలి రూ.272 నిర్ణయించినప్పటికీ, ఇప్పటికీ రెండు వందల రూపాయలు కూడా దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వకంగా ఉపాధి హామీని నిర్వీర్యం చేయడానికి ఖాతాలలో డబ్బులు జమచేయకుండా కూలీలను శ్రమ దోపిడీ గురి చేస్తున్నదని విమర్శించారు. చాలా మంది కూలీలకు జాబ్ కార్డులు లేవని , పని చేసిన వారి ఖాతాలలో డబ్బులు జమ కావడం లేదని, కొత్త జాబ్ కార్డులు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో 150 రకాల పనులు చేస్తున్నారని, పనిని బట్టి అదనపు బత్యాన్ని అందిచవలసి ఉన్న ఇవ్వడం లేదన్నారు .ఉపాధి హామీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా ఉన్న క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయకపోవడం, అధికార యంత్రాంగం చొరవ లేకపోవడంతో మరణించిన, ప్రమాదాలకు గురైన నష్టపరిహారం దక్కడం లేదని అన్నారు. కూలీలకు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు, కూలి డబ్బులు వెంటనే చెల్లించకపోతే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నరసింహ , ఉపాధి కూలీలు ఖాజా, మంజుల, పల్లేష్ గోవిందమ్మా , పరశురామ్, మురళి, మల్లికార్జున్ , వెంకటేష్ పాల్గొన్నారు.





చెక్ పోస్ట్‌ల వద్ద ముమ్మరంగా తనిఖీలు

నారాయణపేటటౌన్ : రాబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్ట్‌ల వద్ద కేంద్ర సాయుధ బలగాలతో భద్రత పెంచడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెక్‌పోస్ట్‌ల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులకు సూచించారు. నారాయణపేట జిల్లా సరిహద్దులో అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్‌లు 7 అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు నారాయణ పేటలో జలాల్ పూర్ చెక్ పోస్ట్, ఎక్లాస్ పూర్ చెక్ పోస్ట్, దామరగిద్దలో కాను కుర్తి , కృష్ణ బ్రిడ్జ్ చెక్ పోస్ట్ , చెగుంట చెక్ పోస్ట్. ఏర్పాటు చేసి నట్లు ఎస్పీ తెలిపారు. అంతర్ జిల్లా సరిహద్దుల్లో మరికల్ లాల్ కోట చెక్ పోస్ట్, కోస్గిలో సంపల్లి తదితర చెక్ పోస్టుల వద్ద కేంద్ర సాయుధ పోలీస్ బలగాలతో జిల్లా పోలీస్‌లతో పటిష్టంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం తదితర విలువైన వస్తువులురవాణా చేయకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని, వాహనాల నెంబర్ల రిజిష్టర్‌లో రికార్డ్ చేయాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు.

ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి : సీఐటీయూ



ఉండవల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలకు పనుల దగ్గర వసతులు కల్పించాలని సీఐటీయూ మండల కార్యదర్శి మోసపోవు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం ఎదుట విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కూలీలకు పనుల వద్ద పూర్తి స్థాయిలో పనులు కల్పించడం లేదని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలో అడప.. దడప కూలీలకు మాత్రమే పనులు కల్పించి అధికారులు చేతులు దులుపు కుంటున్నారని విమర్శించారు. కూలీలకు చెల్లించాల్సిన కూలి డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలకు పనుల దగ్గర సౌకర్యాలు లేక అనారోగ్యాల బారిన పడుతూ చేసిన కష్టమంతా ఆసుపత్రుల పాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండాకాలంలో ఎండ తీవ్రతకు లోనై అస్వస్థకు గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. కూలీలకు గిట్టుబాటు కూలి రూ. 600లు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని కోరారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే పని ముట్లు , టెంట్లు , నీటి వసతులు , ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహ , వెంకటేశ్వర్లు , పాండు , శివ శంకర్ , ప్రభాకర్ , నాగరాజు , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

కే.టీ.దొడ్డిలో నమో ఆప్‌తో మైక్రో డొనేషన్



ధరూర్ : మైక్రో డొనేషన్ కార్యక్రమం తాలుకా కన్వీనర్ బల్గెర శివారెడ్డి ఆధ్వర్యంలో కే.టీ.దొడ్డిలో బీజేపీ నాయకుల సమావేశం ఏర్పాటు చేసుకోని నమో యాప్ డౌన్లోడ్ చేసుకుని నమో యాప్ ద్వారా మైక్రో డొనేషన్ ద్వారా ప్రతి ఒక్కరూ ఆర్థిక సహాయాన్ని చేయాలని మైక్రో డొనేషన్ తాలూకా కన్వీనర్ బల్గెర శివారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు వాల్మీకి దాస్, మండలం అధ్యక్షుడు హన్మిరెడ్డి, జిల్లా యువ మోర్చ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నందిన్నె నాగేష్, మండల యూత్ అధ్యక్షుడు విజయ్ గౌడ్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు రాముడు, ఉపాధ్యక్షులు ఎం.వీరేష్, పార్టీ సీనియర్ నాయకులు సూర్య కాంత్ రెడ్డి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన కూలి రేటు చెల్లించాలి

- బీజేపీ గ్రామ అధ్యక్షుడు వీ.శ్రీనివాస్ చారి



మక్తల్ : పెంచిన కూలీ రేటు రూ.300 లభించేలా ప్రభుత్వ విధానం మార్చాలని బీజేపీ మాధ్వార్ గ్రామ అధ్యక్షుడు వీ.శ్రీనివాస్‌చారి శుక్రవారం ప్రకటనలో కోరారు. కొలతల ప్రకారం.. కూలి డబ్బులు చెల్లించే విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. గతంలో ఉపాధి హామీ కూలి రూ. 272 ఉండేదని, రూ. 300కు పెంచుతూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు. గతంలో నిర్ణయించిన కూలి రూ. 272 జిల్లాలో ఒక్కరికి కూడా దక్కలేదని, రూ.300కి పెంచి ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి కూలీలకు పెంచిన రేటు ప్రకారం కూలీలకు చెల్లించాలని కోరారు.

ఎన్నాళ్లీ.. ఎదురుచూపులు..?

- చెట్ల కిందే నిరీక్షిస్తున్న ప్రయాణికులు
- ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి.
- శిథిలవస్తాలో ఆర్టీసీ బస్టాండ్



ఊట్కూర్ : మండల కేంద్రంలో ప్రయాణికులు చెట్ల కింద నిలబడి బస్సుల కోసం ఎదురుచూసే పరిస్థితి సంవత్సరాల తరబడి ఎదురవుతుంది. ఎండనకా.. వాననక ప్రయాణికులు చెట్ల కింద , డబ్బాల చాటున నిలబడి బస్సుల కోసం ఎదురు బస్సు వచ్చిన తర్వాత ప్రయాణం చేసే పరిస్థితి ఎదుర వుతోంది. ఎండాకాలం , వర్షాకాలంలో ప్రయాణికుల ఇబ్బందులు ఇక చెప్పలేనివి. మక్తల్ - నారాయణపేట మధ్యలో ఊట్కూర్ ఉంది. ఇక్కడి నుంచి మక్తల్ , గద్వాల్ , కర్నూల్ , రాయిచూర్ మరోపక్క నారాయణపేట , దామరగిద్ద , మద్దూర్, కొడంగల్ , పరిగి , యాదగిరి, షోలాపూర్ , గుల్బర్గా తదితర ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులు బస్సులలో రాకపోకలు కొనసాగిస్తుంటారు. ప్రయాణికులు ఎక్కడికీ వెళ్లాలన్నా చెట్లకింద లేదా డబ్బా చాటున నిలబడి బస్సుల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వేసవికాలం ఉండడంతో ప్రయాణికులు ఎండలో నిలబడి బస్సుల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొనడంతో చాలా ఇబ్బం దికరంగా మారిందని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

గ్రామానికి దూరంలో బస్టాండ్..

ఉట్కూర్ చెక్ పోస్ట్ సమీపంలో గత దాదాపు 15 సంవత్సరాల క్రితం ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారు. అప్పట్లో కొన్ని రోజులు బస్టాండ్ ఉపయోగంలో వచ్చినప్పటికీ తర్వాత శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతం శిథిలావస్థలు ఉన్న బస్టాండ్‌కి ప్రహరీ గత మూడు నెలల క్రితం నిర్మించారు. అయినప్పటికీ బస్టాండ్ మాత్రం నేటికీ వినియోగంలోకి రాలేదని ప్రయాణికులు, స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామానికి బస్టాండ్ దాదాపు కిలోమీటర్ దూరంలో ఉండడమే ఇందుకు కారణమని ప్రజలు చర్చించుకుంటున్నారు. బస్టాండ్ వినియోగంలో తీసుకురావాలన్న ఆలోచన అధికారులకు రావటం లేదని ? మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బస్టాండ్ సమీపంలో అక్కడక్కడ ఇండ్లు , దుకాణాలు ప్రజలు నిర్మించుకుంటున్నారు . ఇప్పటికైన బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- వాల్మీకి సంఘం నాయకులు



మక్తల్ : తెలంగాణ రాష్ట్ర వాల్మీకి ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో వాల్మీకుల చిరకాల కోరిక ఎస్టీ జాబితాలో చేర్చాలని, వాల్మీకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వాల్మీకి సంఘం నాయకులు గాంధీ భవన్‌లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సీఎంని కలుసుకోవడానికి ప్రత్యేకంగా సమయం ఇప్పిచ్చిన మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గౌరవ చల్లా వంశీ చందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని చెబుతూ సీఎం హామీ ఇవ్వడం జరిగిందని వాలీకులు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైస్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్, వాల్మీకి రాష్ట్ర కన్వీనర్ వైండింగ్ రాములు, ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు ఏ .రవికుమార్, హనుమంతు, నారాయణ రెడ్డి , రేపల్లె కృష్ణ, బాల మణెమ్మ, వరంగల్ కృష్ణమూర్తి ,అడ్వకేట్ కురుమన్న, నీరజ్, లొట్టి శీను, నాగ శంకర్, భీమన్న నాయుడు, ఎర్ర నరసింహ, రాచాల శ్రీనివాసులు, సత్యనారాయణ, వెంకటేష్, సురేష్, ఆంజనేయులు ,సురేష్, సూర్య ట్రైలర్ ఆంజనేయులు, భారత్ గ్యాస్ వెంకటేష్, బోయ వెంకటేష్ ,బోయ నరసింహ, శరణప్ప ,గోపాల్, రాజ్ కుమార్, రుమాండ్ల రాములు, శరణన్న, వెంకట్ రాములు, రమేష్, రమేష్ నాయుడు, అంజనేయులు ,గడ్డం రమేష్, లక్ష్మన్న, రవి, కొండన్న ,దేవేంద్రప్ప, శివశంకర్, వాల్మీకులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక



ఊట్కూర్ : మండలంలోని పగిడిమారి గ్రామంలో జాతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అధ్యక్షులుగా మన్నే నాగార్జున, గ్రామ కార్యదర్శిగా మరాఠీ రఘునందన్ రావు , ఉపాధ్యక్షులుగా పాత ఇంటి అరుణ్ రాజేశ్వర్ రెడ్డి, గ్రామ సహాయ కార్యదర్శులుగా మన్నే శ్రీనివాసులు , సాకలి భగవంతు, కోశాధికారిగా బొడ్డ అశోక్ , సభ్యులుగా బొంబాయి ఎల్లప్ప , పాత ఇంటి బీరప్ప , మండే రమేష్, సిద్ధి నారాయణలతో పాటు తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులందరికీ సభ్యత్వం చేయించినట్లు తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి : ఎస్ఐ

ఊట్కూర్ : పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలకు భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించినట్లు ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సమస్యత్మక గ్రామాలైన చిన్నపొర్ల, పెద్దపొర్ల గ్రామాలలో కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే (ఐటీబీపీ) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పార్లమెంటు లోక్ సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత, భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, నర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా టీడీపీ ఆవీర్భావ దినోత్సవం

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని కండెన్‌పల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టీడీపీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాములు యాదవ్ స్వగృహ ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భ ంగా రాములు యాదవ్ మాట్లాడుతూ మార్చి 29, 1982 సంవత్సరంలో టీడీపీ ఆవిర్భవించిందని కేవలం 9 నెలల వ్యవధిలోనే పార్టీ అధికారంలోకి తెచ్చిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌కు దక్కుతుందని అన్నారు. నాడు పటేల్ , పట్వారి వ్యవస్థను రద్దుచేసి, ప్రజల సౌకర్యార్థం కోసం మాండలిక వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చి న ఘనత టీడీపీకి దక్కుతుందని అన్నారు. నాడు రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు ఇచ్చిన మహానాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్, కార్యదర్శి మొగులప్ప, మండల ఉపాధ్యక్షుడు వీరన్న గౌడ్, బసవరాజ్ , మహేష్, శివకుమార్, రఘు, మహబూబ్ అలీ పాల్గొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత ..

నారాయణపేటటౌన్ : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అనుమతులు లేకుండా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో కావలి పోషప్ప మొగుల్ మడకకు చెందిన వ్యక్తి అక్రమంగా బైక్ పై మద్యం తరలిస్తుంటే టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రూ. 23,430ల విలువ జేసే మద్యాన్ని పట్టుకుని దామరగిద్ద పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఎన్. బీమయ్య , విటలాపూర్ గ్రామా నికి అక్రమంగా మద్యం తరలిస్తుంటే విటలాపూర్ గ్రామనికి చెందిన వ్యక్తి బైక్ పై మద్యం తరలిస్తుంటే రూ.10,300 విలువ గల మద్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించారు.ఈ సందర్భంగా దామ రగిద్ద ఎస్ఐ వసంత మాట్లాడుతూ పార్ల మెంట్ ఎన్నికలకోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న పోషప్ప, భీమయ్య ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమ లులో ఉన్నందున ప్రజలు అక్రమంగా మద్యం తరలించిన, బెల్టు షాపులలో నిల్వ ఉంచిన, అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





బాధిత కుటుంబానికి పరామర్శ

గట్టు : ఇటీవల గట్టు మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జంగం మఠం బూదయ్యస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పి ంచారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంబడి ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామ కృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బజారి రాము, భీంరెడ్డి వెంకటేష్, యూత్‌మండల అధ్యక్షుడు సంతోష్ , నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.